
సాక్షి
కృష్ణాజిల్లా
గురువారం । 19 । డిసెంబర్ । 2024



ఆకట్టుకున్న నాటికలు

భవానీపురం: జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆల్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ అసోసియేషన్ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 579.00 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 8,067 క్యూసెక్కులు విడుదలవుతోంది.



కొనసాగుతున్న జాతరోత్సవాలు

పెడన: పట్టణంలోని శ్రీపైడమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారంతో ఐదో రోజుకు చేరాయి. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

న్యూస్‌రీల్

ఇందిరాగాంధీ స్టేడియంలో పుస్తక మహోత్సవం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జనవరి రెండో తేదీ నుంచి జరిగే 35వ విజయవాడ పుస్తక మహోత్సవం నగరంలోని ఇందిరాగాంధీ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు సొసైటీ కార్యదర్శి టి.మనోహర్ నాయుడు తెలిపారు. పుస్తక మహోత్సవం తొలుత పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తామని ప్రకటించామని, కానీ ప్రభుత్వం నుంచి వచ్చిన సహకారంతో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్సాహంగా 'ఫిట్ ఇండియా వాక్'



కోనేరుసెంటర్: ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో అందరం భాగస్వామ్యం కావాలని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు పిలుపునిచ్చారు. ఫిట్ ఇండియా వారోత్సవాలలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఫిట్ ఇండియా వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి యువత ఆయువుపట్టు అని, యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. అనంతరం వాక్‌థాన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. శోభన్ బాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్. ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎం. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ. 3.68 కోట్లు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వారికి భక్తులు హుండీల ద్వారా రూ. 3.68 కోట్ల నగదును కానుకలు, మొక్కుబడులుగా సమర్పించారు. భక్తులు ఆది దంపతులకు సమర్పించిన కానుకలను బుధవారం మహా మండపం ఆరో అంతస్తులో లెక్కించారు. 21 రోజులకు గాను 45 హుండీల ద్వారా రూ. 3,68,90,834 నగదుతో పాటు 560 గ్రాముల బంగారం, 9.030 కిలోల వెండి లభించింది. ఇక యూఎస్ఏకి చెందిన 519 డాలర్లు, ఆస్ట్రేలియా డాలర్లు 80, కత్తార్ రియాల్స్ 204, మలేషియా 516 రింగేట్లు, ఒమాన్ బైంసాలు 1700, సింగపూర్ డాలర్లు 916 లభించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఇక ఆన్‌లైన్ ద్వారా రూ. 1, 16, 429 లభించినట్లు పేర్కొన్నారు. కానుకల లెక్కింపును ఆలయ ఈవో కేఎస్ రామరావు, డీఈవో రత్నరాజులతో పాటు ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

డ్వాక్రా సభ్యులకు ఉచిత బయోగ్యాస్ యూనిట్లు



పెనమలూరు: పొదుపు సంఘాలకు ఉచిత బయోగ్యాస్ యూనిట్లు అందజేస్తామని సొసైటీ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఈఆర్‌పీ) సీఈవో జి.వీరపాండ్యన్ తెలిపారు. ఆయన బుధవారం పెనమలూరు గ్రామంలో వినీల పొదుపు సంఘ సభ్యురాలు మొర్ల శివకోటికి ప్రభుత్వం రూ.40 వేలతో ఇచ్చిన బయోగ్యాస్ యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ యూనిట్‌లో 400 కేజీల పేడను, 400 లీటర్ల నీటిని టబ్బులో కలపాలన్నారు. 20 రోజులకు ఎల్‌పీజీ గ్యాస్ తయారవుతుందని వివరించారు. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులకు పశుసంపద నుంచి వచ్చే పేడ ద్వారా గ్యాస్ ఉత్పత్తి అవుతుందన్నారు. భవిష్యత్తులో పలు సంఘాలకు ఈ బయోగ్యాస్ యూనిట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కె.కన్నంనాయుడు, ఎంపీడీవో బి.ప్రణవి, ఏపీఎం జి.కృష్ణంరాజు, సీసీ నాగరత్నం పాల్గొన్నారు.

భరోసా నాస్తి.. రైతు సేవకు స్వస్తి!



'ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కాగిత జనార్దనరావు. పెడన మండలం కూడూరు గ్రామానికి చెందిన రైతు. ధాన్యం చేతికి రావడంతో కూడూరు రైతు సేవ కేంద్రానికి ఇటీవలే వెళ్లారు. అయితే తాము ధాన్యం కొనుగోలు చేయడం లేదని, ఫలానా మిల్లుకు వెళ్లి అమ్ముకోవాలని సిబ్బంది సూచించారు. ఖాళీ సంచులు కూడా అక్కడే తెచ్చుకోవాలని చెప్పారు. కానీ మిల్లు నిర్వాహకులు సరైన సమాధానం ఇవ్వలేదు. దీంతో మరో మిల్లులో ధాన్యం అమ్ముకున్నాడు. గతేడాది రూ.1550కి అమ్ముకోగా ఈసారి రూ.1400 మాత్రమే దక్కింది. మినుము విత్తనాలు కావాలని అడగ్గా.. ప్రభుత్వం నుంచి రాలేదని సిబ్బంది చెప్పడంతో నిరాశగా వెనుదిరిగారు.'

జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో విత్తనం నుంచి విక్రయం వరకూ అన్న నినాదంతో విస్తృత సేవలందించిన ఆర్బీకేలు నేడు కూటమి సర్కారు చర్యలతో శిలా విగ్రహాల్లా మిగిలాయి.

- రైతు భరోసా కేంద్రాల నిర్వీర్యం దిశగా కూటమి సర్కారు అడుగులు
- పేరు మార్చి కనికట్టు చేస్తున్న వైనం
- గత ప్రభుత్వంలో రైతులకు విస్తృత సేవలు
- నేడు ఆర్ఎస్‌కేల్లో లభించని సేవలు, నిర్వహణ గాలికి..
- రైతులకు సరైన సమాధానం ఇచ్చే వారు కరువు
- ఫలానా చోటకు వెళ్లాలనే సూచనలతో సరి

నాడు నభూతో.. నేడు అధోగతి



కూడూరు రైతు భరోసా కేంద్రం

సాక్షి, మచిలీపట్నం/పెడన: ఆరుగాలం కష్టపడి పనిచేసే అన్నదాతకు ఉన్న చోటనే సేవలను అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పింది. రూ.కోట్లు ఖర్చు చేసి, అనేక చోట్ల సొంత భవనాలు నిర్మించి సదుపాయాలు కల్పించింది. వివిధ శాఖల సిబ్బందిని నియమించింది. అవగాహన కల్పించేందుకు లైబ్రేరీలు ఏర్పాటు చేసింది. కియోస్కు మిషన్లు పెట్టి, అనేక రకాల సమాచారం ఆన్‌లైన్‌లోనే అందించేందుకు చర్యలు చేపట్టింది. ఇవి గత ఐదేళ్లలో ఎంతో మంచి ఫలితాలిచ్చాయి. అయితే.. ఆరు నెలలుగా వీటి నిర్వహణ గాలికి వదిలేయడంతో నేడు బోసిపోతున్నాయి. ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆర్బీకేల పేరు మార్చిన కూటమి ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసే దిశగా పావులు కదుపుతోంది. రైతు సేవా కేంద్రం(ఆర్ఎస్‌కే)లలో సేవలపై మంగళవారం పెడన మండలం కూడూరు, నందిగామ గ్రామాల్లో 'సాక్షి' క్షేత్రస్థాయి పరిశీలన చేయగా అనేక లోపాలు వెలుగులోకి వచ్చాయి.



కూడూరు ఆర్బీకేలో పని చేయని కియోస్కు

నేటి దీనావస్థ ఇదీ..

పెడన మండలంలోని కూడూరు, నందిగామ గ్రామాల్లో మంగళవారం సాక్షి నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా ఆర్ఎస్‌కేల్లో కేవలం టెక్నికల్ సిబ్బంది మాత్రమే ఉన్నారు. కియోస్కు మిషన్లు, ప్రింటర్లు పనిచేయక పక్కన పెట్టేశారు. లైబ్రేరీల్లో పుస్తకాలు లేవు. నోటీస్ బోర్డులో వివరాలు లేవు. కూడూరులో గత నెల 21నుంచి ఇప్పటి వరకు 41మంది రైతులు సందర్శించగా 24 మందికి సంచులు ఇచ్చారు. నందిగామలో 11 రైతులు మాత్రమే సేవలు పొందారు. ఇక్కడ ధాన్యం కొనుగోలు చేయడం లేదు. మిల్లుల వద్దకు వెళ్లి అమ్ముకోవాలని సూచిస్తున్నారు. సీజన్ ఆరంభమైనా మినుములు రాలేదు. కేంద్రాల నిర్వహణను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలి నిర్వీర్యం చేస్తున్నట్లు తెలుస్తోంది.

నాటి వైభవం ఇదీ..

జిల్లాలో గత ప్రభుత్వం 390 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఒక్కో ఆర్బీకేకు రూ.23.94లక్షలు చొప్పున సుమారు రూ.97.50కోట్లు ఖర్చు చేసి, ఆధునిక సదుపాయాలతో పక్కా భవనాలు నిర్మించింది. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించింది. రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేలా చర్యలు చేపట్టడంతో మంచి ఫలితాలిచ్చాయి. సాగు పెట్టుబడి తగ్గించి, ఉత్పత్తి పెంచడం, ఈ–క్రాప్ బుకింగ్, ఎరువులు ఇలా.. విత్తనం మొదలు పండించిన పంటను మద్దతు ధరతో అమ్ముకునే వరకు రైతుకు ఆర్బీకేలు అండగా నిలిచాయి. మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్‌లు పంట కొనుగోలుకు సాయం అందించాయి. వ్యవసాయ విజ్ఞానం పెంచే సుమారు 50 పుస్తకాలతో మినీ లైబ్రేరీలు, డిజిటల్ కియోస్కుల ద్వారా అవసరమైన వాటిని ఆర్డర్ చేస్తే 72 గంటల్లో సరఫరా చేశాయి. భూసార పరీక్షలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, ఘన, ద్రవ జీవామృతం తయారీపై శిక్షణ, వీడియోల ద్వారా సూచనలు రైతులకు వచ్చేవి.

మిల్లుల వద్దే..



ఖరీఫ్‌లో వరి సాగు చేయగా.. కొంత వర్షానికి దెబ్బతింది. చేతికొచ్చిన పంటను అమ్ముకునేందుకు రైతు సేవా కేంద్రానికి వెళ్లగా.. మిల్లర్ల వద్దకు వెళ్లి అమ్ముకోమన్నారు. ఖాళీ సంచులు అడిగితే.. అవి కూడా అక్కడే తీసుకోమన్నారు. దీంతో ధాన్యం ప్రైవేటు మిల్లర్ల వద్ద అమ్ముకున్నా. గతంలో ఈ పరిస్థితి లేదు.

– రాంబాబు, వరి రైతు

సేవలు కరువయ్యాయి..



గతంతో పోల్చితే ఆర్ఎస్‌కేల్లో సేవలు బాగా తగ్గాయి. అక్కడి సిబ్బంది సరైన సమాధానం కూడా చెప్పడం లేదు. కొన్ని కేంద్రాల్లో అసలు సిబ్బంది ఉండటం లేదు. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అక్కడికి వెళ్లడం మానేశా. నాలుగున్నర ఎకరాల్లో వరి సాగు చేశా. గత ఏడాది రూ.1550కు అమ్ముకోగా ఈ సారి రూ.1400కే కొన్నారు. దాదాపు రూ. 150 నష్టానికి అమ్ముకోవాల్సి వచ్చింది. ఆర్ఎస్‌కేల్లో సేవలను అందిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

– అశోక్, వరి రైతు

సిబ్బంది కొరత ఉంది..



రైతు సేవ కేంద్రాల్లో సగం సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. కొందరు బదిలీ అయ్యారు. మరి కొందరు సెలవుల్లో ఉన్నారు. ఇంకొందరు విధుల్లో అలసత్వం కారణంగా సస్పెండ్ అయ్యారు. దీంతో ఒక్కొక్కరికి రెండు, మూడు సేవా కేంద్రాలు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాం. ఈ కారణంగా సేవల్లో జాప్యం ఉండొచ్చు. వాటిని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటాం.

– ఎస్. పద్మావతి, జిల్లా వ్యవసాయశాఖాధికారి, మచిలీపట్నం

కృష్ణా జిల్లా పోలీసులకు అభినందన



ఎస్పీ గంగాధరరావుకు అవార్డు అందజేస్తున్న డీజీపీ ద్వారకాతిరుమలరావు

కోనేరుసెంటర్: లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కరించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా పోలీస్ శాఖను రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 14వ తేదీన జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 4,436 కేసులను కక్షిదారులతో మాట్లాడి జిల్లా పోలీసులు పరిష్కరించారు. దీనికి గానూ ఎస్పీ ఆర్. గంగాధరరావుకు రాష్ట్ర పోలీస్‌శాఖ తరఫున అవార్డును డీజీపీ అందజేశారు. ఈ కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరచిన కంకిపాడు ఎస్ఐ సందీప్, పెడన ఎస్ఐ సత్యనారాయణ, నాగాయలంక హెడ్ కానిస్టేబుల్ కె. సుబ్బారావు, గుడివాడ వన్ టౌన్ కానిస్టేబుల్ పి. రాంబాబు, బంటుమిల్లి కానిస్టేబుల్ శివాజీలను కూడా డీజీపీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

కోనేరుసెంటర్: అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం పోతేపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గాలలోని ప్రతి గ్రామంలో మీ భూమి–మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

ప్రజల వద్దకే పాలన..

ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజల వద్దకే పాలనతో అధికారులను గ్రామాలకు పంపి సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. బందరు ఆర్డీఓ కె. స్వాతి, తహసీల్దార్ మధుసూదనరావు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా సివిల్స్ శిక్షణ

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత

భవానీపురం(విజయవాడపశ్చిమ): కార్పొరేట్ స్టడీ సర్కిళ్లకు దీటుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేశామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 600 మంది అభ్యర్థులు అర్హత పరీక్ష రాయగా వారిలో 100 మంది ఉచిత సివిల్స్ శిక్షణకు ఎంపిక య్యారని తెలిపారు. శిక్షణలో ఒక్కో అభ్యర్థికి రూ.2లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఇక్కడ స్టడీ సర్కిల్ కొనసాగుతుందని, త్వరలో అమరావతిలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సివిల్స్ కష్టమే అయినా అసాధ్యం కాదన్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతూ ప్రిలిమ్స్‌కు ప్రాక్టీస్ చేయాలని అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ పోలా భాస్కర్, డైరెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, జిల్లా అధికారి కె. శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, బీసీ కార్పొరేషన్ జేఎండీ తనూజ రాణి, లా ఎక్సలెన్సీ ఐఏఎస్ అకాడమీ ఎండీ డీవీ రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విరమణలకు విస్తృత ఏర్పాట్లు

- 6 లక్షల మంది భవానీలు వస్తారని అంచనా
- పనులు పర్యవేక్షించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భవానీ దీక్షల విరమణకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించేలా పనులు చేపడుతున్నామన్నారు. భవానీ దీక్షల విరమణ కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను బుధవారం కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, దేవదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు భవానీ భక్తులు అమ్మవారికి ఇరుముడులు సమర్పించి దీక్షలు విరమించనున్నారన్నారు. రోజుకు లక్ష మంది చొప్పున 6 లక్షల మంది భవానీలు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

దసరా ఉత్సవాల తరహాలో..

దసరా ఉత్సవాలు విజయవంతం చేసిన తరహాలో భవానీ దీక్ష విరమణల కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్వాయర్ మ్యాట్లు, తాగునీరు సరఫరా వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా భక్తులకు నిరంతరం సూచనలు, సమాచారం అందిస్తామన్నారు. ఆలయం చుట్టుపక్కల మాత్రమే కాకుండా నగరానికి వచ్చే వివిధ రహదారుల వెంబడి వైద్య శిబిరాలతో పాటు విశ్రాంతి ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించి ఇరుముడులు సమర్పించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తులకు అవసరమైన లడ్డూ ప్రసాదాలను సిద్ధంగా ఉంచాలని దేవదాయ అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద స్నానం ఆచరించి మాల విరమణ అనంతరం ఎర్ర వస్త్రాలు నీటిలో వదిలే ప్రాంతంలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రత్యేక యాప్ ద్వారా సమాచారం..

నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ భవానీ దీక్ష విరమణ భక్తుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. క్యూ లైన్ల ఏర్పాట్లు వెయిటింగ్ హాళ్లు, పార్కింగ్ స్థలాలు, లడ్డూప్రసాదం, అన్నప్రసాదాల పంపిణీ వంటి వివరాలు యాప్ ద్వారా భక్తులకు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్ని ముఖ్య ప్రాంతాల్లో సీసీ టీవీలను అమర్చామన్నారు. విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

పారిశుద్ధ్యానికి ప్రత్యేక బృందాలు..

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యాన చంద్ర మట్లాడుతూ పారిశుద్ధ్యానికి సంబంధించి ప్రత్యేక టీమ్‌లను సిద్ధం చేశామన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, స్వచ్ఛంద సంస్థలు, వలంటీర్ల సేవలను వినియోగించుకుని కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ఈవో కేఎస్ రామరావు మాట్లాడుతూ సీతమ్మవారి పాదాలు, పున్నమీ ఘాట్, భవానీ ఘాట్ వద్ద మొత్తం 800 వరకు షవర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడ ఆర్డీవో చైతన్య, ఆలయ ఈఈలు కోటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతకు ప్రాధాన్యం..

దీక్ష విరమణలపై బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర బాబుతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్‌తో మాట్లాడుతూ సమన్వయ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గిరిప్రదక్షిణ ప్రాంతం, క్యూ లైన్లు, ఇరుముడుల పాయింట్లు, హోమ గుండాలు, ఘాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటుపైనా అధికారులకు సూచనలిచ్చారు. రాజీవ్‌గాంధీ పార్కు, పున్నమీ ఘాట్, భవానీ ఘాట్, బబ్బూరి గ్రౌండ్స్, టీటీడీ స్థలం (కుమ్మరిపాలెం), సితార సెంటర్, లోటస్ పక్కన (పున్నమీ ఘాట్), బీఆర్‌టీఎస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన యాప్‌ను ఆవిష్కరించారు. దేవస్థాన ఈవో కేఎస్ రామరావు, డిప్యూటీ ఈవో ఎం.రత్నరాజు, డీసీపీ గౌతమిశాలి, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.



యాప్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

కథా రచయిత కాటూరి త్రివిక్రమ్ కన్నుమూత



కాటూరి రవీంద్ర త్రివిక్రమ్ (ఫైల్)

విజయవాడ కల్చరల్: విజయవాడ నగరానికి చెందిన విఖ్యాత రచయిత, కాలమిస్ట్ కాటూరి రవీంద్ర త్రివిక్రమ్ (79) బుధవారం ఉదయం కృష్ణలంకలోని తన స్వగృహంలో అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదు. నవల, కథ, నాటకం, పద్యం, గద్యం వంటి వాటిల్లో రెండు వేలకు పైగా రచనలు చేశారు. 1974లో ప్రారంభమైన ఆయన రచనా ప్రస్థానం 2024 వరకూ సాగుతూనే ఉంది. ఆయన 16 ఏళ్ల భారత వైమానిక దళంలో పని చేశారు. ఆకాశవాణి కేంద్రంలో ఆయన రచించిన కథలు, నాటికలు ప్రసారం అయ్యాయి. అనేక సాహిత్య పత్రికల్లో కాలమిస్ట్‌గా పని చేశారు. నగరానికి చెందిన సాహితీ సంస్థలు, సాహితీవేత్తలు త్రివిక్రమ్ మృతికి సంతాపం వ్యక్తం చేశాయి.

క్లుప్తంగా

సాగర సంగమాన్ని అభివృద్ధి చేయాలని వినతి



అవనిగడ్డ: కృష్ణానది సంగమ ప్రాంతమైన సాగరసంగమంను ఎకో టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాలని డెప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కోరినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో డెప్యూటీ సీఎంను కలసి ప్రపంచ తెలుగు మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానం పలికానని పేర్కొన్నారు. పాత ఎడ్లంక బ్రిడ్జిని నిర్మించాలని కోరడంతోపాటు, ఎదురుమొండి – గొల్లమంద రహదారికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

పారదర్శకంగా ఫెన్సింగ్ పోటీలు

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళలు, పురుషుల ఫెన్సింగ్ పోటీలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.ఎస్.వి.కృష్ణమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఖరీదైన ఎలక్ట్రానిక్ పరికరాలు రాష్ట్రంలో అందుబాటులో లేనందున గతంలో పోటీలను మాన్యువల్‌గా నిర్వహించామని, దీనివల్ల అసోసియేషన్ ఆరోపణలు ఎదుర్కొందని గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను అద్దెకు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ఫెన్సింగ్ క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పించేందుకు, కచ్చితమైన ఫలితాలు వెల్లడించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతిభ ఉన్న ఫెన్సింగ్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కృష్ణానదిలో వ్యక్తి మృతదేహం



తాడేపల్లి రూరల్: కృష్ణానది పుష్కర ఘాట్ వద్ద మృతదేహం లభ్యంది. మృతుడిని పెనమలూరు మండలం కానూరు గ్రామంగా పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం మేరకు.. బుధవారం రాత్రి కృష్ణా నదిలో మృతదేహం ఉందన్న సమాచారం అందుకున్న తాడేపల్లి పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికి తీయించి, తాడేపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నది ఒడ్డున నిలిపిన ఆటోను పోలీసులు పరిశీలించగా రామకృష్ణ పేరుతో ఆధార్ కార్డు లభించింది. దాని ఆధారంగా ఆ వ్యక్తిది పెనమలూరు మండలం కానూరు గ్రామంగా గుర్తించారు. ఆటోలో బ్యాంక్ పాసు పుస్తకం, ఫోన్ లభించాయని, ఫోన్‌లో కాంటాక్ట్ నంబర్లను పోలీసులు సంప్రదించగా ఎవరూ సరైన సమాధానం ఇవ్వలేదు. బ్యాంక్ పాసుపుస్తకంలో ఉన్న అడ్రస్, ఆటో సీ బుక్‌లో చిరునామాలు వేరువేరుగా ఉన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేసి రామకృష్ణ మృతికి కారణాలు తెలుసుకుంటామని పోలీసులు తెలిపారు.


ఎగ్‌బాకుతున్న ధర

• కోడి గుడ్ల ధరకు రెక్కలు • రిటైల్‌లో కోడిగుడ్డు వెల రూ.7 • నాటు కోడిగుడ్డు రేటు రూ.15 నుంచి రూ.20

గుడ్లవల్లేరు: కోడిగుడ్ల ధరకు రెక్కలు వచ్చాయి. ధర రోజు రోజుకూ ఎగబాకుతోంది. కార్తిక మాసం తర్వాత ఒక్కసారిగా ధర పెరిగింది. మాంసాహారం ధరలు కొంతమేరకే పెరిగాయి. కోడిగుడ్లకు మాత్రం డిమాండ్ అధికమైంది. కృష్ణా జిల్లాలో నిత్యం కోడి గుడ్ల వినియోగం 20 లక్షలకు పైమాటే ఉంది. గతంలో ఒక్కొక్క గుడ్డు ధర రూ.5 నుంచి రూ.6 ఉండేది. నాలుగైదు రోజులుగా 30 గుడ్లు ఉండే ఒక్కో ట్రేను రూ.210 చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. సూపర్ మార్కెట్లో ఒక్కొక్క గుడ్డు ధర రూ.10 వరకు పలుకుతోంది.

నాటుకోడి గుడ్డు సప'రేటు'

ఫారం గుడ్లే కాకుండా నాటుకోడి గుడ్లను కూడా మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఒక్కొక్క గుడ్డు రూ.15 నుంచి రూ.20 వరకు పలుకుతోంది. నాటు గుడ్డు గతంలో రూ.10కే లభించేది. ఫారాల్లో గుడ్ల ధరలు అమాంతంగా పెరిగిపోవటంతో నాటుకోడి గుడ్ల ధరను కూడా వ్యాపారులు నానాటికీ పెంచేస్తున్నారు. చికెన్ ధర గతంలో కిలో రూ.180 నుంచి రూ.210 మధ్యలో ఉండేది. ఇప్పుడు కూడా ఒక రూ.10 అటూ ఇటుగా ఉంటుంది. మటన్ వచ్చేసరికి కిలో రూ.వెయ్యి ఉండేది. ఇప్పటికీ అదే ధర కొనసాగుతోంది. కోడిగుడ్లు మాత్రం నానాటికీ అమాంతంగా పెరిగిపోవటంతో వినియోగదారులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.



రోజూ 20 లక్షల పైమాటే...

కృష్ణాజిల్లాలో రోజువారీ కోడిగుడ్ల వాడకం 20 లక్షల పైమాటే ఉంది. గుడ్డు ఆరోగ్యకరమని చెబుతున్న వైద్యుల సలహాల మేరకు గుడ్లను వాడే వినియోగదారులు నానాటికీ పెరిగిపోతున్నాయని వెటర్నరీ అధికారులు చెబుతున్నారు. చలికాలంలో గుడ్లను శరీరానికి ఎక్కువగా వెచ్చదనం వస్తుందని వాడుతున్నారని పేర్కొంటున్నారు. జిల్లాలోని ప్రజలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో గుడ్ల వినియోగం కూడా జరుగుతోంది. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు అధికంగా ఉండటం కూడా నానాటికీ అధికమైంది. వీటిలో గుడ్ల వాడకం ప్రతి స్నాక్స్ కోటింగ్‌కు వాడటంతో పాటు ఫ్రైడ్‌రైస్ తయారు చేసే చెఫ్‌కు గుడ్డు లేకుండా వంట అనేది ముందుకు వెళ్లదు. మరొక వైపు క్రిస్మస్, న్యూ ఇయర్ వంటి పండుగలు వస్తుండటంతో కేక్‌ల తయారీకి గుడ్లు తప్పనిసరి. ఈ నేపథ్యంలో గుడ్లకు డిమాండ్ అనుకోని రీతిలో పెరిగిపోయింది.

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ఉయ్యూరు: ఉరి వేసుకుని పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గండిగుంట శివారు వెంకటాపురంలో బుధవారం జరిగింది. ఉయ్యూరు పట్టణ పోలీసుల కథనం మేరకు.. గండిగుంట శివారు వెంకటాపురంలో నివసించే పోలన శ్రీనివాసరావు, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె పోలన గీతామాధురి (15) ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం ఉదయం తండ్రి శ్రీనివాసరావు వ్యవసాయ పనులకు, తల్లి లక్ష్మి విజయవాడలో ఓ వస్త్ర దుకాణంలో పనికి, ఇంటర్ చదువుతున్న అక్క కళాశాలకు వెళ్లారు. గీతామాధురి స్కూలుకు వెళ్లి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో భోజనానికి ఇంటికి వచ్చింది. వంట గదిలోకి వెళ్లి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన శ్రీనివాసరావుకు వంట గదిలో కుమార్తె ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. స్థానికుల సాయంతో కిందకు దించి చూసేసరికి మృతిచెందింది. బిడ్డ మృతదేహాన్ని చూసి శ్రీనివాసరావు భోరున విలపించాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లి లక్ష్మి, కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు గీతామాధురి భౌతిక కాయాన్ని చూసి గుండెలవిసేలా రోదించారు. పట్టణ ఎస్ఐ విశ్వనాథ్ ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



గీతామాధురి మృతదేహం

21న జాబ్‌మేళా

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఉమ్మడి కృష్ణాజిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రయివేటు కంపెనీల్లో ఉద్యోగాలు చూపించేందుకు ఈ నెల 21వ తేదీన స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.విక్టర్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్, దొడ్ల డెయిరీ లిమిటెడ్, కోస్టల్ న్యూమటిక్ ఏజెన్సీస్, రమా క్లాత్ స్టోర్స్ మొదలైన కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు 21వ తేదీ ఉదయం తొమ్మిది గంటల విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరిగే జాబ్‌మేళాకు విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 93912 54464, 93477 79032 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు మొట్టికాయలు

మచిలీపట్నంటౌన్:రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు కృష్ణాజిల్లా వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు వేసింది. స్వగృహ లబ్ధిదారు జయశ్రీ ఇంటి కోసం చెల్లించిన మొత్తాన్ని 9 శాతం వడ్డీతో తిరిగివ్వాలని, ఆమె ఎదుర్కొన్న మానసిక వేదనకు రూ.50 వేలు, ఖర్చులకు మరో రూ.10 వేలు చెల్లించాలని తీర్పు చెప్పారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు నందిపాటి పద్మారెడ్డి, సభ్యురాలు రాయల శ్రీలక్ష్మి ఈ తీర్పు చెప్పారు. ఈ తీర్పును 30 రోజుల్లోగా అమలు చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం నగరానికి చెందిన ఎం.జయశ్రీ ఏపీ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్‌కు 2010లో రూ.11,91,250 చెల్లించి పక్కాగృహం కొనుగోలు చేశారు. 2011 నాటికి అన్ని సదుపాయాలతో నిర్మాణాన్ని పూర్తి చేసి అప్పగిస్తామని రాజీవ్ స్వగృహ అధికారులు హామీ ఇచ్చారు. 2015లో ఇంటిని అప్పగించారు. అయినా ఇంటిలో నీటి సరఫరా, రహదారి సౌకర్యం, కాంపౌండ్‌వాల్, డ్రైయిన్‌ను ఏర్పాటు చేయలేదు. అధికారులను ఈ సౌకర్యాలు కల్పించాలని ఎన్నిసార్లు అడిగినా సమస్య పరిష్కరించలేదు. దీంతో ఆమె మచిలీపట్నంలోని జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. తను ఇచ్చిన ఇంటిని తిరిగి అప్పగిస్తానని, తాను చెల్లించిన మొత్తాన్ని తనకు ఇప్పించాలని కోరారు. ఈ కేసును విచారించిన జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు, సభ్యులు పైవిధంగా తీర్పు చెప్పారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



మంత్రి శ్రీనివాస్‌ను కలిసిన వినతిపత్రం ఇచ్చిన వీఓఏల సంఘం ప్రతినిధులు

ఘంటసాల: రాష్ట్రంలోని వీఓఏ (యానిమేటర్స్)లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారిత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కూటమి నేతలకు ఏపీ వెలుగు వీఓఏ (యానిమేటర్స్)ల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభుదాస్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 27,837 మంది వీఓఏలు పని చేస్తున్నారని, 28 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. అయినా తమకు ఉద్యోగ భద్రత లేదని పేర్కొన్నారు. వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నేరుగా తమ బ్యాంక్ ఖాతాల్లోనే వేతనాలు జమ చేయాలని, కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, అధికారుల వేధింపులు, బెదిరింపులకు అడ్డుకట్ట వేయాలని, వీఓఏలు చనిపోతే వారి కుటుంబ సభ్యుల్లో వారికి వీఓఏ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. మూడేళ్ల కాలపరిమితి పూర్తయిన వీఓఏలను తొలగిస్తామని అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల వీఓఏలు కొల్లూరి నాని, నాగమణి, ఇతర జిల్లాలకు చెందిన ఎ.వనజ, పి.యేసురత్నం, ఎం.గంగాదేవి, బి.రాణి, సి.కిరణ్ పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థను కొనసాగించాలి

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గ్రామ/వార్డు వలంటీర్ వ్యవస్థను కొనసాగించి ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్నికల ముందు వలంటీర్లకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరుతూ ఏపీ వలంటీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 గంటల ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. బుధవారం విజయవాడలోని దీక్ష శిబిరంలో పాల్గొని వలంటీర్లకు రామకృష్ణ మద్దతు తెలిపారు. 50 గంటలు పూర్తికావడంతో నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వలంటీర్లు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదన్నారు. ఎన్నికల్లో సాక్షాత్తు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వలంటీర్లకు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నారని పేర్కొన్నారు. వలంటీర్ వ్యవస్థను కొనసాగించాలని, రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని అమలు చేసి ముఖ్యమంత్రి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. వలంటీర్ల గురించి రాష్ట్రంలో మంత్రులు తెలిసీ తెలియనట్లుగా మాట్లాడటం బాధాకరమన్నారు. వరదల సమయంలో వలంటీర్లను ఏ విధంగా వినియోగించుకున్నారని ప్రశ్నించారు. నిన్న మొన్నటి వరకు సచివాలయాల్లో వలంటీర్ల అటెండెన్స్ తీసుకున్నారని, నేడు దాన్ని కూడా రద్దు చేయడం బాధాకరమన్నారు. వలంటీర్లను పార్టీలకు ఆపాదించడం సరికాదన్నారు. కూటమి పెద్దలు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. దీక్షలో పాల్గొన్న వలంటీర్లు మమత, సరోజిని స్వల్ప అస్వస్థకు గురికావడంతో ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఈ దీక్షలో లంకా గోవిందరాజులు, వలంటీర్లు కుమార్, శిరీష, వెంకటసుబ్బయ్య, రాజేష్, వాసు తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, లంకా గోవిందరాజులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఉన్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయండి



గంగూరు రైతు సేవాకేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

పెనమలూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 20వ తేదీన కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా పెనమలూరు మండలంలోని గంగూరు గ్రామాన్ని సందర్శిస్తారని కలెక్టర్ డి.కె. బాలాజీ తెలిపారు. సీఎం పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గంగూరులో కలెక్టర్ బాలాజీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం గంగూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని, గ్రామంలోని వెంకటాద్రి మిల్‌ను సందర్శిస్తారని, ఆ తరువాత రైతు సేవా కేంద్రంలో రైతులకు అందుతున్న సేవలను తెలుసుకుంటారని, రెవెన్యూ సదస్సులో పాల్గొంటారని వివరించారు. రైతు సేవా కేంద్రంలో సీఎం రైతులతో ముఖాముఖి మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకుంటారని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా రహదారులు గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, ఎస్పీ గంగాధరరావు, ఆర్డీఓ షారోన్, డీఎస్‌ఓ పార్వతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
విజయవాడ మెయిన్ బ్రాంచ్ (13340), విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ☏ 0866-2567779, 9440905155

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ... సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం ప్రకటన.

... రూ. 30,27,618.00/ ... 08.01.2025 ...

ఈ-వేలం తేది & సమయం: 08.01.2025, మ॥ 02.30 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ... RTGS/NEFT ద్వారా తేది: 07.01.2025, సా॥ 5.00 గం.ల లోపుగా ... జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏవైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

రిజర్వు ధర: రూ. 21,50,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,15,000/-

... www.canarabank.com ... ఫోన్: 0866-2567779, 9440905155.
ఈ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), ... https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఈ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 18.12.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచి, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4R, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008 ... ఫోన్: 8331011695, ఇ-మెయిల్: amvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తులు మరియు చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

... 08.01.2025 ...

ఇ వేలం తేది & సమయం: 08.01.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.01.2025, ఉ॥ గం॥ 10.00 గం॥ల లోపు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో ... RTGS/NEFT ద్వారా తేది: 08.01.2025, ఉ॥ 10.00 గం.ల లోపుగా ... జమచేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు	బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
... బ్రాంచ్, విజయవాడ M/s శ్రీ ... ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ & కరస్పాండెంట్: శ్రీ ...	రూ. 2002.98 లక్షలు	రూ. 1921.00 లక్షలు (ఆస్తి నెం.1 & 2)	రూ. 192.10 లక్షలు (ఆస్తి నెం.1 & 2)

తనఖాలో ఉన్న ఆస్తి వివరములు:

ఆస్తి నెం.1: ...

ఆస్తి తనిఖీ తేది & సమయం: 04.01.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. ... www.canarabank.com ... ఫోన్: 8331011695
... రూ. 10,000/- ... రూ. 25,000/- ... రూ. 50,000/- ...
ఇ-వేలం విధానం ... మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/ 9892219848 /8160205051, ఇ-మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com

తేది: 17.12.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస ట్యుటోరియల్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE
PLOT FOR SALE
■ ప్లాట్స్! ప్లాట్స్!! అమరావతి రాజధానికి దగ్గరలో మెయిన్ రోడ్ ఆనుకొని 40 ఎకరాల మెగా CRDA వెంచర్‌లో ఈస్ట్ & కార్నర్ ప్లాట్స్ కొరకు & బ్యాంక్ లోన్ సౌకర్యంతో ✆ 93468 22484

SERVICES
GOLD FINANCE
■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED
■ వెస్ట్ ఇబ్రహీంపట్నం BPCL కంపెనీ పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు Male / Female కావలెను. జీతం : 14,000/- + PF + ESI, 9 గం॥ల డ్యూటీ ✆ 96036 77274

■ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 15,000 నుండి 20,000 వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్ : 95027 12418

■ Job Mela on 19th December 2024 at BR Concepts Pvt Ltd Vijayawada. Qualification:10th - PG. Companies IT, Non It, Core, Banking Call us 8886642960, 61 to 76 Address: 2nd Floor, Union Bank Building, Krishna Nagar, opposite SIRIS Company, Vijayawada, Andhra Pradesh - 520007

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటివద్దనే వుంటూ ఒక గంట పార్ట్ టైం మాన్యువల్ వర్క్ చేయుటకు స్త్రీ / పు॥ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు వాట్సాప్ చేయండి. 98856 82589

■ Wanted Urgent Technicians in Security Systems Resetting Break Opens. Qul: ITI/ Diploma, Age: 25+, Gender Males, Freshers Also Accepted. 91543 59602

■ Wanted Telecallers in ICICI & Axis Bank personal loans (DSAMODE) Salary : 10,000 +, Contact : ✆ 95335 44440

■ ప్రముఖ ఆప్ కమింగ్ గ్రూపు హోటల్, విజయవాడ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్ * ప్లంబర్ *సెక్యూరిటీ గార్డు * హౌస్ కీపింగ్ బాయ్స్ *ఆకర్షణీయమైన జీతం. సంప్ర : ✆ 72888 85598

■ సెక్యూరిటీ గార్డులు మరియు డ్రైవర్స్ (లేడీస్/జెంట్స్) కావలెను. విజయవాడ బందర్ రోడ్, MG రోడ్ ఏరియాల్లో టెంపరరీగా ఒక నెల రోజులు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్‌కి రోజుకు 500/- & డ్రైవర్‌కు - 700/- ✆ 888 555 3852, 8099 444 758

■ గూడవల్లి ఆటోనగర్ మరియు VJA సిటీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఒంటరి వారికి వసతి సౌకర్యం. సంప్ర :✆ 92472 71222, 96423 13999

■ ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో మెడికల్ షాపు (ఫార్మసీ)లో పనిచేయుటకు B.Pharmacy చదివి అనుభవం కలిగిన స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర : ✆ 93973 41745

■ అప్నా హోమ్ కేర్ హైదరాబాద్ ఫిమేల్ కేర్ టేకర్స్ మాత్రమే కావలెను. జీతం: 18-20వేలు, సంవత్సరం లోపు 22-25కి పెరిగే అవకాశం. వయస్సు: 20-45లోపు ఉచిత భోజన వసతి. 7680922316

■ విజయవాడ సింగ్‌నగర్‌లోని ఓకే సూపర్ మార్కెట్ నందు అనుభవం గల క్యాష్ కౌంటర్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. మంచిజీతం. సంప్ర: 94927 68717

■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్. జీ: 18K. Ph: 9640400073, 9160900024

■ కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం, HYD 8317512135

గమనిక

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
మచిలీపట్నం, పెడన 9912220543 | అవనిగడ్డ 7995666983 | గుడివాడ 7995092115 | పామర్రు 9010577706 | కైకలూరు 9951602985 | నందిగామ 7995092114 | జగ్గయ్యపేట 9912220547 | మైలవరం, ఇబ్రహీంపట్నం 9010223734 | తిరువూరు 9951020399 | నూజివీడు 9912220544